మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :274 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 05-03-2025 పేజీలు :8 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## కొత్త రేషన్ కార్డులకు ముహూర్తం ఫిక్స్...



హైదరాబాద్, మార్చి 04: రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. ఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఫైనల్ చేశారు. లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితోపాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖరారు చేశారు.ఇక రేషన్ కార్డుపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న వారికి కూడా కొత్త కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వారందరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ ప్రభుత్వం ఆదేశించారు.ఇంకోవైపు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలంటూ ఇప్పటికే ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో ప్రజలంతా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొనేందుకు మీ సేవలను క్యూ కట్టారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకానికి రేషన్ కార్డు తప్పని సరి కావడంతో.. వీటి కోసం దరఖాస్తు చేసుకొనే వారి సంఖ్య పెరుగుతోంది.అదీకాక ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టింది. ఆ సర్వేలో సైతం కుటుంబ సభ్యుల ఆదాయం, ఇతర వనరులకు సంబంధించి కీలక సమాచారాన్ని నమోదు చేసింది. దీంతో రాష్ట్రంలోని ప్రజల ఆదాయంపై ప్రభుత్వానికి ఓ నిర్దిష్టమైన సమాచారం ఉంది. దాంతో దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే రేషన్ కార్డు అందించేలా రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో మార్చి 30వ తేదీ తెలుగు సంవత్సరాది.. ఉగాది. ఆ రోజున కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు సీఎం రేవంత్ రెడ్డి తన స్వహస్తాలతో శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఉండాలనే ఓ స్పష్టమైన లక్ష్యంతో రేవంత్ సర్కార్ వడి వడిగా అడుగులు వేస్తోంది.

## కాళేశ్వరం కడితే మేం అభ్యంతరం తెలిపామా..?



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య జల వివాదం తారాస్థాయికి చేరింది.. కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందంటూ తెలంగాణ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును చేపట్టడంపై తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది.. ఏపీ సీఎం చంద్రబాబు తెరపైకి తీసుకువచ్చిన బనకచర్లకు సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరం చెప్పడం.. తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే.. బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణ సీఎం అభ్యంతరం తెలపడంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు.. సముద్రంలోకి వెళ్లే నీటిని తీసుకెళ్తే తప్పేంటి అంటూ ప్రశ్నించారు. వృధా నీటితో బనకచర్ల కడితే నష్టమేంటని.. కాళేశ్వరం కడితే తాము అభ్యంతరం తెలిపామా..? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.. నీరు వృధా కాకుండా మీరూ ప్రాజెక్ట్‌లు కట్టుకోండి అంటూ సూచించారు.. సముద్రంలోకి వెళ్లే వృధా నీటిని.. కరువు ప్రాంతాలకు తరలిస్తే బాధపడొద్దు.. అంటూ చంద్రబాబు సూచించారు. కాగా.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం గోదావరి–బనకచర్ల లింక్ పథకానికి రూపకల్పన చేసిందని రేవంత్ రెడ్డి కేంద్రానికి ఫిర్యాదు చేశారు. జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు కంప్లయింట్? చేసిన కొన్ని గంటల్లోనే ఏపీ సీఎం చంద్రబాబు స్పందించడం చర్చనీయాంశంగా మారింది.. ఈ వివాదంపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

భారీ మెజార్టీతో గెలవడం సరికొత్త చరిత్ర..


గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం సరికొత్త చరిత్ర అన్నారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలోని మొత్తం ఐదు పట్టభద్రుల ఎమ్మెల్సీలు కూడా టీడీపీ వాళ్లే ఉండటం సరికొత్త రికార్డ్ అన్నారు. మంగళగిరి టీడీపీ ఆఫీస్‌లో జరిగిన ఎమ్మెల్సీల విజయోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ గెలుపుతో ప్రజలకు కూటమి ప్రభుత్వంపై ఉన్న

## సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం..

హైదరాబాద్, మార్చి 04: ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు ఆమెను హోలిస్టిక్ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం సింగర్ కల్పనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. నిజాంపేటలోని వర్టెక్స్ ప్రివిల్లేజ్‌లో ప్రసాద్ అనే వ్యక్తితో కలిసి కల్పన నివసిస్తున్నారు. ఈ క్రమంలో.. వ్యక్తిగత కారణాలతో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అపార్ట్‌మెంట్ వాసులు పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కల్పనను స్థానిక ప్రైవేట్ హోలిస్టిక్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. కల్పన స్పృహలోకి రావడంతో.. పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తున్నారు. అయితే, కల్పన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెప్పారు.



## మార్చిలోపు ఎల్‌ఆర్‌ఎస్ పూర్తవ్వాలి



నాగర్‌కర్నూల్, మార్చి 4 : ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ మార్చి నెల చివరి నాటికి పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. కలెక్టర్ జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, డీఎల్‌పీవో, మునిసిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియపై ప్రజల్లో పూర్తి అవగాహన కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని, అందులో భాగంగా బస్టాండ్‌లు, హొటళ్లు, రైల్వే స్టేషన్లు, ప్రజా సమూహ కేంద్రాలు, వాట్సాప్ స్టేటస్ ద్వారా ఎల్‌ఆర్‌ఎస్ ప్లాట్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రకటనల ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రకటనలు, బ్రోచర్లు, వార్తా పత్రికల ద్వారా సమాచారాన్ని విస్తృతంగా ప్రాచుర్యం 2లో

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం..

హైదరాబాద్, మార్చి 04: ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసింది. మొదటి సంవత్సరం పరీక్షలు.. రేపటి నుంచి అంటే.. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. వీరి కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు1,532 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది.మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది.

## మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత

వరంగల్, మార్చి 4: మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎయిర్ పోర్ట్‌కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు 2లో




## తేల్చి చెప్పేశారు.. ఆదివారం ఆఖరు..

హైదరాబాద్ సిటీ: అనుమతులు లేని హోర్డింగ్‌లను తొలగించేందుకు ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. నిర్ణీత గడువులోపు స్వయంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో తామే తొలగిస్తామని స్పష్టం చేశారు. సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో యాడ్ 2లో

# కాళేశ్వరం కడితే మేం అభ్యంతరం తెలిపామా..?

నమ్మకం మరింత పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ సహా అనేక హామీలు ఇచ్చామని.. కానీ ఖజానా చూస్తే దిక్కుతోచని పరిస్థితి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అయితే ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే తల్లి వందనంతో పాటు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని తెలిపారు. దేశంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా సాగుతోందన్నారు.


## మార్చిలోపు ఎల్ఆర్ఎస్ పూర్తవ్వాలి

కల్పించాలని తెలిపారు. 2025 మార్చి 31లోపు రెగ్యులరైజే షన్ చార్జీలు చెల్లిం చిన అభ్యర్థు లకు 25శాతం రాయితీ లభిస్తుం దని ప్రచారం కల్పించాలన్నారు. మునిసిపల్ కమీషనర్లు, ఎల్‌టీపీ(లైసెన్సింగ్ సర్వేయర్లు, ప్లానర్లు)లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించాలని ప్రతి మునిసిపాలిటీ మరియు గ్రామపంచాయతీల్లో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు అధికా రులను ఆదేశించారు.

## తేల్చి చెప్పేశారు.. ఆదివారం ఆఖరు..

ఏజెన్సీ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ రెండు నెలల్లో మునిసిపల్ కమిషనర్లు పలుమార్లు సమావేశమై చెప్పినా మీరు పట్టించుకోలేదని, అందుకు హైడ్రా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వివరించారు. ప్రభుత్వం కొత్త విధానం రూపొందిస్తున్న దృష్ట్యా.. రెన్యూవల్స్ నిలిచిపోయాయని, తాము రుసుము చెల్లించలేక పోయామని యాడ్ ఏజెన్సీ ప్రతినిధులు రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన.. రుసుము చెల్లించే హోర్డింగ్‌లను సర్కారు కొత్త పాలసీ ప్రకటించే వరకు తొలగించబోమన్నారు. హోర్డింగ్‌ల అనుమతుల ద్వారా ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆదాయం రావాల్సి ఉండగా, రూ.20-30 కోట్లు మాత్రమే వస్తోందన్నారు.

## సిసి రోడ్ వేయాలని కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 4:
తుంగతుర్తి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం 2 వ వార్డులో గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి సీసీ రోడ్డు శిథిలావస్థకు చేరి వర్షాకాలంలో పూర్తిగా నీళ్లు ఉండడంతో తాము కష్టాలు చవిచూస్తున్నామని వీధివాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ, నూతన సీసీ రోడ్డు నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రత్యేక అధికారి దయానంద్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డును మొదట పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో వీధివాసులైన నెమరు గుమ్మల సురేందర్ రావు, గుజ్జా సురేందర్ రావు, సందు లలిత, ఓరుగంటి శ్రీనివాస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాజా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో ఇవి గమనించారా.

అమరావతి, మార్చి 04: తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తన సత్తా చాటింది. కూటమి మద్దతు ఇచ్చిన అన్ని స్థానాల్లో ఆ యా అభ్యర్థులు విజయాన్ని అందుకున్నారు. అంతేకాదు.. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు 65 శాతానికి పైగా ఓట్లు నమోదయ్యాయి. సాధారణ ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. వాటి అనంతరం రాష్ట్రంలో జరిగిన తొలి ఎన్నికలు.. వీటిలో సైతం కూటమి ఘన విజయం సాధించింది. కూటమి అధికారం చేపట్టి.. జస్ట్ ఎనిమిది నెలల తర్వాత వచ్చన ఈ ఎన్నికల్లో ప్రజలు ఏక పక్ష తీర్పు ఇవ్వడం ద్వారా చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లు అయింది. టీడీపీ అభ్యర్థులు పోటీ చేసిన రెండు స్థానాల్లో వారు తిరుగులేని మెజార్టీతో గెలుపొంది రికార్డు సృష్టించారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 67 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో 8 నెలల పాలనను దీవించేలా తీర్పు వచ్చిందనే ఓ చర్చ సైతం సాగుతోంది. 2024లో జరిగిన ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేర్ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. నేడు అంతకు మించి అంటే.. 65 శాతంపైగా ఓట్ షేర్‌తో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం లభించింది.

# మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద

మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మాములూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు. ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతు సేవా సహకార సొసైటీలో యూరియాను రైతుల సద్వినియోగం చేసుకోవాలి

### ఉమ్మడి నల్గొండ డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 4:
తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం నందు 440 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నదని అవసరం ఉన్న రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ గారి ఆదేశానుసారం ఈ సీజన్లో తుంగతుర్తి సొసైటీ నుండి దాదాపు 5000 బస్తాల యూరియాను రైతులకు పంపిణి చేశామని తెలిపారు. తుంగతుర్తి సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు అవసరం మేరకు సొసైటీకి వచ్చి యూరియాని తీసుకెళ్లొచ్చు అని అన్నారు. యూరియా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సూర్య రావడానికి వ్యవసాయ అధికారులతో



మాట్లాడి యూరియాని ఇప్పించినందుకు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత రైతు బాంధవుడు స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి వందన వెంకటేశ్వర్లు సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు

## భారత విప్లవోద్యమంలో కామ్రేడ్ రవన్న పాత్ర మరువలేనిది

# ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 04)
భారత విప్లవోద్యమంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) పాత్ర మరువలేనిదని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. మంగళవారం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న ) తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సభ పోస్టర్ ను డి. కొత్తపల్లి గ్రామం స్టేజి కామ్రేడ్ యానాల చంద్రారెడ్డి స్థూపం వద్ద సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భూమి, బుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) క్రియాశీలకంగా పాల్గొన్నాడని తెలిపారు. చిన్న వయసులోనే దోపిడీ, పీడన,అసమానతలు పోవాలని కలలు కన్నాడని,అవి రద్దు కావాలంటే ఎర్రజెండా వెలుగులో వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని కొనసాగించాలని అజ్ఞాత దళంలో చేరినాడని అన్నారు. అనేక నిర్బంధాలను,దాడులను, ఎన్ కౌంటర్లను ఎదుర్కొని నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు విప్లవ కమ్యూనిస్ట్ నాయకుడుగా జీవించాడని అన్నారు.



48 ఏళ్ల అజ్ఞాత జీవితంలో ఏనాడు వెనకడుగు వేయకుండా ప్రజా పోరాటాలకు మార్గం చూపాడని కొనియాడారు.పీడిత ప్రజల విముక్తి ప్రతిఘటన పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని నమ్మి ఆచరించాడని అన్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ రాజకీయాల వెలుగులో కామ్రేడ్ రవన్న అతి, మితవాదాలకు వ్యతిరేకంగా బలమైన విప్లవ రాజకీయాలను నిలబెట్టాడని తెలిపారు. కామ్రేడ్ రవన్న పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని,మోడీ ఫాసిస్ట్ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, నూతన రైతు,కార్మిక చట్టాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
రాష్ట్రంలో 6 పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రజలకు,కార్మికులకు రైతులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని, జంబో నోటిఫికేషన్ ప్రకటించి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని లేకుంటే బి.ఆర్.ఎస్ అనుసరించిన విధానాలనే అనుసరిస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు భయం లింగయ్య, పల్లెర్ల సోమయ్య, పడిశాల సంజీవ, తంగెళ్లపల్లి విక్రమ్, నాతి బాలరాజు, పేరమళ్ల జానీ, బి. మల్లయ్య, ఏర్పుల శ్రీను, ఏనుగుల అంజమ్మ,భూషబోయిన లక్ష్మమ్మ, మంజుల, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా ఉండడం నిషేధం

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దేవరుప్పుల మండల కేంద్రంలోని బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎన్ ఎస్ చట్టం అమలు ఉందని పోలీస్ కమిషనరేట్ తెలిపారు. ఈరోజు నుండి గుంపులు ఉండడం ర్యాలీలు సభలు ధర్నాలు సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించబడ్డాయి. అలాగే పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించిన సీఐ మహేందర్ రెడ్డి వారితోపాటు స్థానిక ఎస్సై సృజన్ కుమార్, కానిస్టేబుల్ ,తదితరులు, పాల్గొన్నారు



# పశువులకు మేతగా మారిన పంట పొలాలు ..!

- సాగునీరు లేక అల్లాడుతున్న రైతులు
- వరి పొలంలో మూగజీవాలను
- మేపుతున్న పెద్దతండ రైతులు
- స్థానిక ఎమ్మెల్యే స్పందించి రైతులకు సాగునీరు అందించాలి







దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): ప్రస్తుత యాసంగి సీజన్ లో వేసిన పంటలకు సాగునీరు అందక వరి పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతుల బాధలు చూసి సాగునీరు అందించే ఏర్పాటు చేయాలి అన్నం పెట్టే రైతన్న కు అరిగోసల దేవరుప్పుల మండల వ్యాప్తంగా రోజురోజుకు పంట భూములకు నీళ్లు లేక నెర్రెలు పడి అగ్గి తెగులు అధికమైందని రైతులు వాపోతున్నారు పెద్ద తండా గ్రామ రైతులు భూక్య లక్కు ఐదు ఎకరాలు, గుగులోతు నరసయ్య మూడెకరాలు,భూక్య సోమని మొక్కజొన్న రెండు ఎకరాలు వేస్తే నీళ్లు లేక ఎండిపోయింది. భుక్య బుజ్జి వరి నాటు పెట్టి నీళ్లు లేక రెండు ఎకరాలు ఎండిపోయింది,

దొనబండ తండా గ్రామానికి చెందిన గుగులోతు మోహన్ మూడు ఎకరాలు వరి నాటు పెట్టి పూర్తిగా ఎండిపోయింది. ఆ రైతు కాల్వ కింద రెండు బోర్లు వేశాడు. కాల్వ వస్తేనే బోరు పోస్తుంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, వరి పంటకు నీరు అందక పూర్తిగా ఎండిపోయింది. దీంతో చేసేదేమీ లేక కౌలు రైతు ఎనిమిది ఎకరాల వరి పొలాన్ని వదిలి వేసుకున్నాడు. దీంతో ఎండిన పొలాలకు ఆ తండాకు చెందిన రైతులు మూగజీవాలను మేపుతున్నారు. రిజర్వాయర్ నుండి నీళ్లు మండలానికి వస్తాయని ఉద్దేశంతో ప్రతి రైతు తన పొలంలో వరి పంట వేశారు. పంట పొట్ట దశకు రాగానే భూగర్భ జలాలు అడుగున పడడంతో పంట పొలాలకు నీరు సరిపోక రైతులు దిక్కులేని స్థితిలో ఉన్నారు, గత ప్రభుత్వ హయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలో ఏ ఒక్క పొలం కూడా ఎండిపోకుండా నీళ్లు రైతులకు ఇచ్చారని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే వరి పొలాలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులకు ఇప్పటికైనా సాగునీటి సౌకర్యం కల్పించి అలాగే ఎండిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రైతులు ఆరోపిస్తున్నారు.

# సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టిఎన్జీఓస్ కాలనీలో రూ. 45 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ ను ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్లో రహదారి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా,నాణ్యతతో పూర్తిచేసిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈఈ మల్లికార్జున్, డీఈ కవిత , సూపర్వైజర్ మహేష్ రెడ్డి, రాజు, పవన్ డివిజన్ నాయకులు, టీఎన్జీవోస్ కాలనీ వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఏల సుందర్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికను మండల కేంద్రంలో నిర్వహించగా గౌరవ అధ్యక్షుడిగా మునగాల ఉమా ప్రకాష్. అధ్యక్షుడిగా ఎలా సోమ సుందర్ . ఉపాధ్యక్షుడిగా కౌరగాని చరణ్. ప్రధాన కార్యదర్శిగా చింతకింద మహేష్. కోశాధికారిగా అనంతుల సురేష్. కార్యవర్గ సభ్యులుగా పంతం అశోక్. మాశ ట్టి గౌతం. దుబ్బాక శ్రీనివాస్. బీసు ఉదయ్ కుమార్. మహేశ్వరం వెంకటేష్. బొమ్మెర శ్యాం కుమార్. ఎన్నుకున్న మండల మెడికల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో, గుండు సుధాకర్, మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా ఏల సుందర్ దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికను మండల కేంద్రంలో నిర్వహించగా గౌరవ అధ్యక్షుడిగా మునగాల ఉమా ప్రకాష్. అధ్యక్షుడిగా ఎలా సోమ సుందర్ . ఉ పాధ్యక్షుడిగా కౌరగాని చరణ్. ప్రధాన కార్యదర్శిగా చింతకింద మహేష్. కోశాధికారిగా అనంతుల సురేష్. కార్యవర్గ సభ్యులుగా పంతం అశోక్, మాశ ట్టి గౌతం, దుబ్బాక శ్రీనివాస్, బీసు ఉదయ్ కుమార్. మహేశ్వరం వెంకటేష్. బొమ్మెర శ్యాం కుమార్. ఎన్నుకున్న మండల మెడికల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో. గుండు సుధాకర్, కొంగ సతీష్, మావిడాల మని ప్రసాద్, మహేశ్వరం వెంకటేష్, మావిడాల నవీన్, పెండం శీను, గుమ్మడవెల్లి ఏలేందర్, శ్రీకాంత్, నల్ల వీరస్వామి,సతీష్, తదితరులు, పాల్గొన్నారు,మావిడాల మని ప్రసాద్, మహేశ్వరం వెంకటేష్, మావిడాల నవీన్, పెండం శీను, గుమ్మడవెల్లి ఏలేందర్, శ్రీకాంత్, నల్ల వీరస్వామి,సతీష్, తదితరులు, పాల్గొన్నారు,




# పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని....

**డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి.....**




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ విభాగం (టాక్స్ సెక్షన్) తొ డిప్యూటీ కమీషనర్ ఛాంబర్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ... ఆస్థి పన్ను లక్ష్య సాధనకు, రాబోయే ఆర్థిక సంవత్సరాంతాన్ని దృష్టిలో ఉంచుకుని, పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.టాప్ డిఫాల్టర్‌లపై డిస్ట్రెస్ వారెంట్‌లు జారీ చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.నోటీసుల తర్వాత కూడా పన్ను చెల్లించకపోతే, డిస్ట్రెస్ నోటీసులు జారీ చేసి, ఆ తర్వాత ఆస్తులను స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని డీసీ తెలిపారు.నివాస భవనాల పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్ పొంది, వాణిజ్య కార్యకలాపాలకు ఉ పయోగిస్తున్న భవనాల యజమానులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పన్ను తప్పించుకునేందుకు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిని నివాస మరియు నివాసేతార పన్ను విధించేల చర్యలు తీసుకుంటామని తెలిపారు.బకాయిలున్న యజమానులు (ఏరియర్స్ ఇంట్రెస్ట్) వన్ టైమ్ సెటిల్మెంట్ 90% మాఫీ ఉండకపోవచ్చని, కావున బకాయిదారులు తమ యొక్క ఆస్థి పన్ను నిర్ణీత గడువులో చెల్లించి మహా నగర్ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా డీసీ కోరారు.ప్రజలు తమ యొక్క ఆస్థి పన్ను ఆన్లైన్ ద్వారా, మీసేవ కేంద్రాలలో, బిల్ కలెక్టర్ వద్ద చెల్లించుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో మహేందర్ రెడ్డి , ఏఎంసి, కృష్ణ, ఏఎంసి, టాక్స్ ఇన్స్పెక్టర్ లు బిల్ కలెక్టర్ లు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిల్, కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంగళవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ ఆరేకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు సర్కిళ్ల పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెండర్లు పూర్తయిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసీ అధికారులు ఈఈ లు దుర్గాప్రసాద్, కెవిఎస్ రాజు, గోవర్ధన్ గౌడ్, డీఈలు ఆనంద్, విశాలాక్షి, దుర్గాప్రసాద్, రమేష్, నిఖిల్, ఏఈలు జగదీష్ , భాస్కర్, ప్రతాప్, ప్రశాంత్, సంతోష్, సంతోష్ రెడ్డి, రాజీవ్, శ్రావణి, సాయి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# తనదైన శైలిలో ముందుకు వెళ్తున్న మీనాక్షి నటరాజన్ ..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యురాలిగా మీనాక్షి నటరాజన్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆమె తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ఆ క్రమంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ పార్లమెంట్ వారీగా మంగళవారం నుంచి సమీక్షలు (%=వజఱవషం%) చేయనున్నారు. గాంధీ భవన్‌లో 2 గంటల నుండి సమీక్షలు నిర్వహిస్తారు. ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు మెదక్, సాయంత్రం 5 గంటలకు మల్కాజ్ గిరి పార్లమెంట్‌పై సమీక్ష జరుపుతారు.

# ప్రజా పాలనకు పాటల నిరాజనం



సికింద్రాబాద్ మార్చి 4 (నమస్తే హైదరాబాద్)
సికింద్రాబాద్, బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న సారథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమలను ప్రజల్లో తీసుకుపోవడంలో భాగంగా ప్రజా పాలన కు పాటల నీరజమనే కార్యక్రమ పేరుతో రవీంద్ర భారతి లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు విచ్చేశారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి గాయకులు వచ్చి తమ తమ పాటలు పాడి ప్రజలచే నీరాజనాలు పొందారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ఎకిషాల పురుషోత్తం, విద్యా కమిషన్ సభ్యులు చారు కుంట వెంకటేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జియాపల్లి భద్రన్న, బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి, మాదిగ దండోరా నాయకులు దేవిని సతీష్, తెలంగాణ సాంస్కృతి సారథి చైర్మన్ వెన్నెల, డాక్టర్ అల్లిబెల్లి మహేందర్, ఇటుక రాజు మాదిగ, జన్ను కనకరాజు మాదిగ, చింత స్వామి, చారకొండ వెంకటేష్, వేలాది మంది కవులు, కళాకారులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పంట పొలాలు, కాలువలను సందర్శించిన ఝూన్సీ రెడ్డి

( నమస్తే హైదరాబాద్ ):పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి , గౌరవ పాలకుర్తి శాసన సభ్యురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదర్శం మేరకు. పాలకుర్తి మండలంలో పంట పొలాలు, కాలువలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత పదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా మోసం చేశారని, కాలువల పూడికతీత పనులను నిర్లక్ష్యం చేయడం వల్ల మంగళవారం రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు.

గత పాలకులు వ్యవసాయానికి సంబంధించిన మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల, ముఖ్యంగా కాలువల సంరక్షణపై దృష్టి పెట్టకపోవడంతో, నీటి లభ్యత లోపించి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని వారు పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ప్రజల ముందుకు వచ్చి రైతులతో మాట్లాడటం విపరీతమైన తతంగమని, ఇంతవరకు చేసిన తప్పులను దాచిపెట్టేందుకు ఆరాటపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంలో, రైతుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా కాలువల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరాగని కుమారస్వామి, మండల పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, రైతులు, తదితరులు, ఉన్నారు.





# రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ డెవలప్మెంట్ యజమానులతో సమావేశం



పోచారం మార్చి 4 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ పోచారం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలనుసారం రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ డెవలప్మెంట్ యజమానులతో ఎల్ఆర్ఎస్ పై ఈరోజు మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి ఎల్ఆర్ఎస్ 20-20 పై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పై ఎటువంటి ప్రశ్నలున్న, సందేహాలు ఉన్న మున్సిపల్ ఆఫీస్ కు వచ్చి నివృత్తి చేసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజులో 25% రాయితీ సద్విని యోగం చేసుకోండి - ఘట్కేసర్ కమిషనర్

ఘట్కేసర్ మార్చ్ 4 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ ఘట్కేసర్ పురపాలక సంఘం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 20 20 సంవత్సరంలో 1000 రూపాయలు చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ యజమానులకు ఎల్ఆర్ఎస్ ఫీజులో 25% రాయితీ ఇచ్చారని, ఈ అవకాశం మార్చి 31 2025 వరకు ఉంటుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ బి చంద్రశేఖర్ తెలియజేశారు. మార్చి 4న ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో లేఅవుట్ ఓనర్లతో మరియు ప్లాట్ ఓనర్స్ తో మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కార్యాలయం నందు ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు ఎల్ఆర్ఎస్ పై ఉన్న మీ ప్రశ్నలను, సందేహాలను, హి హెల్ప్ డెస్క్ వద్దకు వచ్చి నివృత్తి చేసుకోగలరు.



# ఉత్సాహంగా పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం

## పాఠశాల విద్య మధుర స్మృతులను మిగులుస్తుంది ప్రిన్సిపాల్ మల్లయ్య





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 4: జీవితంలో పాఠశాల విద్య మధుర స్మృతులను మిగిలిస్తుందని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని అందుకోసం లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని అన్నారు. తరగతి గదిలో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలిమెట్టు పాఠశాల అని క్రమశిక్షణతో విద్యా విలువలను మెలకువలను ఉపాధ్యాయుల నుండి నేర్చుకొని ప్రతి ఒక్కరూ 10 జిపిఏ తో పాటు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాల విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరిలో నీతి నిజాయితీ క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు

పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి ఆశయాలను సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎండి నజీర్, కె. వెంకట గోపాల్,ఉపాధ్యాయులు జి లింగమూర్తి,సురేష్,అనిత, రాధా, స్వప్న, ఉమా,మున్ని తదితరులు పాల్గొన్నారు

# బిజెపి గెలుపు ద్వారానే టీచర్లకు, పట్టభద్రులకు న్యాయం జరుగుతుంది-మహిపాల్ రెడ్డి

## మల్కా కుమరయ్య చరిత్రత్మక విజయం

ఘట్కేసర్ మార్చ్ 4 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు బిజెపి అభ్యర్థి విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించి, సంబరాల్లో భాగంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా మోడీ నాయకత్వం పై విశ్వాసంతో ఉపాధ్యాయులు మల్కా కొమరయ్య కి ఓట్లు వేసి గెలిపించారని, మొదటి ప్రాధాన్య ఓట్లతో గెలిపించి చరిత్ర సృష్టించారు అని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ కూడా బిజెపి బలపరిచిన అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేసి, కొమురయ్యకు ఓటు వేసిన టీచర్లు అందరికీ ప్రతేక్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యువ మోర్చా అధ్యక్షుడు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు పల్లె



మధు, కోటేశ్వర్, కొమ్మిడి దామోదర్ రెడ్డి, పల్లె ఆంజనేయులు, నరసింహారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, మాధవి, కట్ట మధుసూదన్ రెడ్డి, యువ మోర్చా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, భూత అధ్యక్షులు మమత శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో బీజేపీ విజయోత్సవ సంబరాలు..



**నమస్తే హైదరాబాద్ :**
మండల కేంద్రంలో బీజేపీ విజయోత్సవ సంబరాలు
ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ జిల్లాల తపాస్ బలపరిచిన బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య గారి గెలుపు సందర్భంగా అడ్డగూడూర్ మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి విజయోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు మాట్లాడుతు విద్యావంతులు ఉపాధ్యాయులు విద్యార్థులు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఈ దేశం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించి తెలంగాణలో మార్పు కావాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య గారిని గెలిపించడం జరిగింది బిజెపి అభ్యర్థులకు ఓటు వేసినా ప్రతి ఒక్కరి ఉపాధ్యాయుల సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన ప్రజా సమస్యల అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పోరాటం చేస్తుంది గెలుపు ఓటమిలు సంబంధం లేకుండా ప్రజలలో ఉండే పార్టీ బిజెపి పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలిచే విధంగా పని చేస్తాము అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు కొత్తూరు నవీన్ కుమార్ లింగాల నరసింహ గౌడ్ మండల ఉపాధ్యక్షులు మరాటి కుమారస్వామి జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి గారు మండల మాజీ అధ్యక్షులు మేకల ఇమ్మానియేల్ మండల కార్యదర్శి దేశ బోయిన నాగరాజు బూత్ అధ్యక్షులు కూరాకుల యాదగిరి వెల్లవి బూత్ అధ్యక్షులు నిమ్మల రమేష్ గౌడ్ మొదలైనవారు పాల్గొన్నారు

# ఎల్లమ్మ తల్లి పండుగ పూజలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యషీల్ గౌడ్




**నమస్తే హైదరాబాద్ :** బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ కార్యకర్త బుగ్గ కనకరాజు స్వగృహంలో ఎల్లమ్మ తల్లి పండుగ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశీల్ గౌడ్అనంతరం వారికి కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించారు.
పిలవగానే వచ్చినందుకు యషీల్ గౌడ్ కి కనకరాజు వారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు
ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్, మండలం యూత్ నాయకులు ముల్లె నాగేంద్ర బాబు గ్రామశాఖ యూత్ అధ్యక్షులు గుండ్ల భాను ప్రసాద్ పార్టీ కార్యకర్తలు బుగ్గ ఎమేష్ ఎల్లేష్ రమేశ్,ఎల్లయ్య మరియు తధితరులు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ కాలువ నీటి సామ ర్థ్యాన్ని పెంచి ఎండిపోతున్న పంటలను కాపాడాలి కంబాల శ్రీనివాస్

**నమస్తే హైదరాబాద్ :** తిరుమలగిరి:తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల మహాసభ కనుక అశోక్ అధ్యక్షతన తొండ గ్రామంలో మంగళవారం నాడు జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రా ష్ట్ర రైతుసంఘం సూర్యాపేటజిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మా ట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ నీటి సామర్థ్యాన్ని పెంచి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని రా ష్ట్ర ప్రభుత్వాన్ని ఆయనడిమాండ్ చేశారు. పంటలకు పెట్టుబడి గణనీ యంగా పెరిగిందని పంటల్ని కాపా డకపోతే రైతాంగానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుద్దని శ్రీనివాస్ ఆవేద న వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ పంటల ప్రణాళికను అమలుచేయ క పోవడం వలన అనేక రకాల ఇ బ్బందులు రైతాంగం,ప్రజలు ఎదు ర్కొంటున్నారని వ్యవసాయ శాఖ పంటలప్రణాళికనుఅమలుచేయా లని శ్రీనివాస్ ప్రభుత్వాన్నికోరారు. పంటల బీమా పథకం ఈ రాష్ట్రం లో అమలు కావటం లేదని, కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన సవరించి,పంటల బీమా బాధ్యత ను కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం వలన రైతులకు న్యాయం జరుగు తుందని కానీ కార్పొరేట్ బీమా కం పెనీలు కేవలం లాభాపేక్షతప్పసేవా దృక్పథం లేదని శ్రీనివాస్ తెలిపా రు. ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన



రెండు లక్షల రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చే శారు. రైతు భరోసా రైతులు పంట లు వేసే ముందే వారివారి ఖాతా ల్లో జమచేయాలని,యాసంగి పం టకు సంబంధించిన రైతు భరోసా నేటికీ రైతుల ఖాతాల్లో జమచేయ లేదని,తక్షణమే రైతుభరోసాఇవ్వా లని కంబాల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సన్నధాన్యా నికి ఐదువందల రూపాయలబోన స్ ఐకెపిసెంటర్లో అమ్మకాలుచేసిన రైతాంగానికి నేటికీ జమ కాలేదని వెంటనే జమ చేయాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ రైతుసంఘంజిల్లాఅధ్యక్షుడుఎల్లం ల యాదగిరి,తీపిరాల శ్రీకాంత్, రై తు సంఘం నాయకులు ఫయాజ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు ఇక్బాల్, రైతుసంఘంనాయ కులు సట్టు నరసయ్య,ఎల్లంల కొ మరెల్లి,జంపాల మల్లయ్య, నాగు లగానిమల్లయ్య,సుంచుసత్తయ్య, జంపాల శ్రీనివాస్,కుదురుపాక ఉ ప్పలయ్య, ఎల్లంల కొమరయ్య, ముత్యాల యాకన్న,వెంకన్న తది తరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ డిమాండ్



**నమస్తే హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య,ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో టీజేయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యబారిన పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వార మృతి చెందితే వారి కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్సగ్రెషియో ఇవ్వాలని, కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా అధికార ప్రదినిది ఆరుట్ల కిషోర్ కుమార్,యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు చీమ్ముని రాజు తదితరులు పాల్గొన్నారు.

# జె వై జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**నమస్తే హైదరాబాద్ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కపురం గ్రామానికి చెందిన సయ్యద్ మగ్దూం అనారోగ్యం తో మృతిచెందారు. విషయం తెలిసిన వెంటనే చరవాణి ద్వారా మృతిని కుటుంబాన్ని తో మాట్లాడి, మనోధైర్యం కల్పిస్తూ, తన వంతు సహాయంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,జె వై జి ఫౌండేషన్ అధినేత, జడల యశీల్ గౌడ్ 5వేలు ఆర్థిక సహాయం అందించి వారి పిల్లల పై చదువుల కోసం సహాయం చేస్తా అని భరోసా కల్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, పుట్ట వీరేష్, మాజీ యంపిటిసి రాసాల మల్లేష్, నల్లమాస సత్యనారాయణ, రత్నపురం శ్రీను, బిఆర్ఎస్ యువజన నాయకులు రాసాల లింగాస్వామి, జనగాం మహేష్, పాల క్రాంతి, రాసాల రాజు, రాసాల శరత్, రాసాల క్రిష్ణ, మాకోల్ భాను మరియు గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి....

## – ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా, ఒత్తిడిలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని కోరుతూ ఈ సందర్బంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు
ఓ ప్రకటనలో బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు..ఈ సందర్బంగా మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరుకుంటున్నాను..మీ భవిష్యత్ కు కీలకమైన మలుపు ఇది..పరీక్ష హాల్ కు సకాలంలో చేరుకోండి.. ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి. మీ లక్ష్యం దరికి తప్పక చేరుస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు తెలిపారు.



# నాచారంలో నిర్మిస్తున్న వంతెన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**నమస్తే హైదరాబాద్ :** నాచారం బాబా నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న నాచారం పెద్ద నాలాపై 94 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ మరియు అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు నాలాకి అడ్డుగా ఉన్న మంచినీటి పైపు తొలగించాల్సిందిగా జలమండలి వారికి తెలియచేసిన కూడా రావడం లేదని చెప్పడంతో అప్పటికప్పుడు జలమండలి జియంతో మాట్లాడి తక్షణమే అడ్డుగా ఉన్న మంచినీటి పైపులైన్ తొలగించాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంతెన నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని



అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ నాగేందర్ డి ఈ బాలకృష్ణ ఏ ఈ కీర్తి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ జలమండలి మేనేజర్ సిరాజ్ మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం.... భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :**
పొలాలు ఎండిపోతున్నాయని రైతులు సాగునీరు విడుదల చేయాలని కోరిన వెంటనే రెండు రోజుల క్రితం కాల్వను పరిశీలించి ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ముత్తిరెడ్డిగూడెం వద్ద రైతులను ఒప్పించి మరియు దీప్తి హొటల్ పక్కన ఆగి ఉన్న బస్వపురం కాల్వ పనులు పుర్తి చేయించి బస్వపురం ప్రాజెక్ట్ నుండి గచ్చు బాయి చేరువుకు నీటిని విడుదల చేసారు ఈ కాల్వ ద్వారా పెంచికల్ పహాడ్, రామచంద్రాపురం, కేసారం, బాలంపల్లి, చందుపట్ల, కుమ్మరిగూడెం, వీరవెల్లి చెరువులు నిండుతాయి నీటి విడుదలపై రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసారు రైతులతో కలిసి నీటి ప్రవాహాన్ని పరిశీలించి నీరు రావడంతో పూలు చల్లి సంబరాలు జరిపారు.







# మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలు పొందడం చాలా సంతోషకరమ్....బి జె పి

**నమస్తే హైదరాబాద్ :**
భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపొందిన సందర్భంగా స్థానిక వినాయక చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది.

ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్, నిజాంబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రత్యార్థులపై మల్క కొమరయ్య మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుపొందడం చాలా సంతోషకరమని ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ఈ గెలుపు రాబోయే స్థానిక ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా, పట్నం శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ నరాల శ్రీనివాస్ గారు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ల బిక్షపతి గారు,కాదురి అచ్చయ్య, వైజయంతి,పట్నం కపిల్, జనగాం నరసింహాచారి, ఎం డి మహమూద్, ఎంగిలి లక్ష్మణ్,యటా వెంకట్,ఎదగని సంతోష్ ,ఉడుత భాస్కర్, రత్నపుర శ్రీశైలం, రాళ్లబండి కృష్ణాచారి ,మట్ట వేణుగోపాల్ , నాగేల్లి శ్రీనివాస్, గౌతి రాజేష్, కొల్లోజు సతీష్, తాడూరి బాల శంకర్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, కొలిచెలిమా మల్లికార్జున్,రావుల సంతోష్, తిరుమలేష్,అశోక్, తుమ్మల నాగేష్, నరాల రమేష్,వాస నర్సింగ్, బోడ స్వామి,బుగ్గ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన డీసీపీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి

## రాజన్నగూడెం రోడ్డు పనులు పూర్తి చేయించాలని మంత్రిని కోరిన లీడర్లు



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర రోడ్లు, భవనాలు అండ్ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో మోత్కూరు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఈ ప్రాంత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంతో పాటు అభివృద్ధి పనులపై వివరించారు. మోత్కూరు నుంచి రాజన్నగూడెం వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా చేయడంతో పాటు త్వరగా పూర్తి చేయడం లేదని, దీంతో రాజన్నగూడెం ప్రజలతో పాటు వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించగా ఆ పనులు త్వరగా పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, నూనెముంతల వెంకటేశ్వర్లు, సుదగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



**నమస్తే హైదరాబాద్ ؟/**
రాజాపేట గ్రామం లో దాడి సాయిలు (అంబెడ్కర్ నగర్)లో మృతి చెందగా మంగళవారం కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ 5000 ఆర్థిక సహాయం అందజేసారు.

ఈ కార్యక్రమం లో ఊట్కూరి అశోక్, చెలమపల్లి లక్ష్మన్,సంగం మధు,చింతల కృష్ణ, కోయ ఉపేందర్, సఖీణాల చిరంజీవి,కోయ మధు,ఎర్రగోకుల కృష్ణ,కూతురి లింగం,చింతల దాసు కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# సాంప్రదాయంగా ప్రారంభమైన శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు....

**నమస్తే హైదరాబాద్ :** రాజపేట మండలం రేణిగుంట గ్రామ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవములు మంగళవారం ఉదయం సాంప్రదాయంగా ప్రారంభమయ్యారు. ఆలయ ట్రస్టు సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్, నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలను ప్రారంభించగా వైదిక కార్యక్రమ నిర్వాహకులు యజ్ఞాచార్య మంగళగిరి నవీన్ ఆచార్య బృందం, అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలను ఆరంభించారు. మంగళ వాయిద్యాలతో కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలం నివేదన తీర్థ ప్రసాద గోష్టి గోపూజ శ్రీ విశ్వక్సేన స్వామి వారి సన్నిధిలో ఉత్సవ మూర్తులకు స్నపన కార్యక్రమం అభిషేకాలు నివేదన మంగళ శాసనం తీర్థ ప్రసాద గోష్టి సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం సభా ప్రార్ధన ఉత్సవ అనుజ్ఞ శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం రుత్విక్ మరణం మృత్యం గ్రహణ అంకురార్పణ హెూమం వైన తేయ ప్రతిష్ట ఆదివాసం నివేదన మంగళ శాసనం తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు జరిగాయి. మరో ఐదు రోజులపాటు విశేష కార్యక్రమాలు వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు పూలమాలలతో పచ్చని తోరణాలతో అలంకరించారు. స్వాగత ఫ్లెక్సీలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి.

# పారుపల్లిలో స్వపరిపాలన దినోత్సవం

**నమస్తే హైదరాబాద్ :**
మండలంలోని పారుపల్లి పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా జూకాంటి శశాంక్, ఎమ్మెల్యేగా సాయి ప్రీతం, జడ్పీ చైర్మన్గా సోనీ, జిల్లా కలెక్టర్గా చాడ హరి కృప, డీఈవోగా శ్రావిక, ఎమ్మార్వోగా భూపతి బాలు, ఎండిఓగా శ్రీవిద్య, ఎంఈఓ గా జష్వంతి వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏం శశికుమార్ , ఉపాధ్యాయులు రమేష్, రాంప్రసాద్, నర్మదా, రవళి, కృపా, రజిని,పారిజాత , గోపాల కిషన్ పాల్గొన్నారు




# 03 రాజాపేట.... ఫోటో రైటప్ : టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డిని సన్మానిస్తున్న గుంటి మధుసూదన్ రెడ్డి.

## టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరు నర్సిరెడ్డిని సన్మానించిన గుంటి మధుసూదన్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :**
రాజపేట మండలం జాల గ్రామ తాజా మాజీ సర్పంచి రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి ని హైదరాబాద్ తన నివాసంలో కలిసి ప్రత్యేక శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నన్నూరి నర్సిరెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. రాజపేట మండలంతో ప్రత్యేక సంబంధాలు గల నన్నూరి నర్సిరెడ్డి తెలుగుదేశం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ టీటీడీ బోర్డు సభ్యులుగా నియమితులైన సందర్భంగా గుంటి మధుసూదన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.



# అమరావతి, రుషికొండ భవనాలపై రగడ..

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు హాట్ హాట్‌గా జరుగుతున్నాయి. మంత్రి అచ్చెన్నాయుడు మాజీ మంత్రి, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య అటు వైసీపీ, ఇటు టీడీపీ ప్రభుత్వాల హయాంలో పాలన, అభివృద్ధిపై వాడివేడిగా చర్చ జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన పలు పథకాలపై ఇద్దరు నేతలు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చ పెట్టాలని బొత్స సత్యనారాయణ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా విశాఖ రుషికొండ భవనాల వ్యవహారం మీద అధికార విపక్షాల మధ్య మాటల మంటలు చెలరేగాయి. ఏపీలో అమరావతి రాజధాని ప్రాంతంలో తాత్కాలిక భవనాలకు పెద్ద ఎత్తున ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేశారని వైసీపీ ఎమ్మెల్సీలు విపర్శించారు. దీంతో అధికార కూటమి నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది. విశాఖలో రుషికొండ భవనాలకు ప్రజా ధనం దుర్వినియోగం చేయలేదా అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.అయితే రుషికొండ భవనాల నిర్మాణంలో అవినీతి జరిగితే విచారణ ఎందుకు జరపడం లేదన్నారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. విచారణ జరిపించడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోందన్నారు. ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ, సెక్రటేరియట్ భవనాలు తాత్కాలికం కాకపోతే.. మళ్లీ టెండర్లు ఎందుకు పిలిచారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంత్రి అచ్చెన్నాయుడు బదులిస్తూ తమది కక్ష సాధింపు ప్రభుత్వం కాదని అందుకే వైసీపీ హయాంలో నిర్మాణాలు చేసినా బిల్లులు చెల్లించామని అన్నారు. అమరావతి సచివాలయం ఇతర భవనాలు తాత్కాలిక భవనాలు అని ఎవరు చెప్పారని అవి శాశ్వత భవనాలేనని అని అచ్చెన్నాయుడు బదులిచ్చారు.



# బనకచర్లపై ఒక పార్టీ రాజకీయం చేస్తుంది




అమరావతి, మార్చి 04: తెలుగు జాతి కోసం పెట్టిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తెలుగు జాతిని అగ్రగామిగా నిలపాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. తనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు ప్రాంతాలు సమానమని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ భవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయోత్సవ సభ మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ విజయోత్సవ సభలో సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును తాను ఎప్పుడు వ్యతిరేకించ లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గోదావరిపై ప్రాజెక్టులు నిర్మించండి.. నీళ్లు తీసుకోండంటూ తెలంగాణ పాలకులకు సూచించారు. అలాగే గంగా, కావేరీ నదులను అనుసంధానం చేయాలని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో దేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నడిపిస్తున్నారన్నారు.

దేశం దశ, దిశ మార్చే సంస్కరణలు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకువచ్చారని వివరించారు. జాతి, రాష్ట్ర ప్రయోజనాలే తన ప్రయోజనాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక బనకచర్ల ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సముద్రంలోకి పోయే నీళ్లు.. కరువు ప్రాంతానికి తీసుకెళ్తే ఎవరూ బాధపడనక్కర్లేదంటూ తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలకు ఆయన సూచించారు. గోదావరి నీళ్లు పోలవరం నుంచి బనకచర్లకు తీసుకెళ్తానని గతంలో చెప్పానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సముద్రంలోకి పోయే నీళ్లు తీసుకెళ్తామంటే.. ఒక పార్టీ రాజకీయం చేస్తోందంటూ సీఎం చంద్రబాబు నాయుడు విమర్శించారు. తాజాగా జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరు కూటమి అభ్యర్థిలు భారీ అధిక్యంతో గెలుపొందారు. అంతేకాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో కంటే.. ఓటింగ్ షేర్ బాగా పెరిగినట్లు ఈ ఎన్నికల్లో క్లియర్ కట్‌గా స్పష్టమైంది. ఇది గత 8 నెలల పాలనకు ప్రజా తీర్పుగా కూటమిలోని నేతలు అభివర్ణిస్తున్నారు. అలాంటి వేళ.. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎమ్మెల్సీ విజయోత్సవ సభను నిర్వహించారు. మరోవైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. తాజాగా ఢిల్లీలో పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో వారిరువురు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే గోదావరి జలాల వినియోగంలో ఏపీ దూకుడు మీద వెళ్తుందంటూ ఫిర్యాదు చేశారు. అదే విధంగా ఏపీలో బనక చర్ల అంశాన్ని సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తెలంగాణ సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకు వెళ్లారు. అలాంటి వేళ... సీఎం చంద్రబాబు పై విధంగా స్పందించారు.

# వైభవంగా... శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం

## కన్నుల పండుగగా మహిళల బోనాల ఊరేగింపు

## ప్రకృతికి ప్రతిరూపాలు గ్రామదేవతలు



**నమస్తే హైదరాబాద్ :** వర్గల్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు వైభవంగా జరుగుతుండగా, మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఊరేగించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కళ్యాణ వేదికపై అధిష్టింపజేశారు. అనంతరం రెండు గంటల పాటు జరిగిన కళ్యాణ మహోత్సవంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, నిర్వహించారు. అయితే గ్రామాల్లో ప్రకృతికి ప్రతిరూపాలుగా గ్రామదేవతలను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుండగా, అమ్మవారి ఆశీస్సులతో పిల్లా పాపలు సంతోషంగా ఉంటారని, పాడి పంటలు సంవృద్ధిగా పండుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతిఏటా ఉత్సవాలు నిర్వహిస్తుండగా, గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తాళ్ల ప్రభుదాస్ గౌడ్, మక్తాల యాదగిరి గౌడ్, గజ్వేల్ బాల్ కిషన్ గౌడ్, కొండల్ గౌడ్, మహేందర్ గౌడ్, జహంగీర్ గౌడ్, తౌటి కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాజీ జెడ్పిటిసి తాళ్ల సుధారాణి ప్రభుదాస్ గౌడ్ పేర్కొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు....

## శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థిని విద్యార్థులు

ఎగ్జామ్‌కు ఒక్క రోజు ముందే సెంటర్ సరిచూసుకోవాలినీ

ఎగ్జామ్ హాల్‌లోకి సెల్ ఫోన్లు, డిజిటల్ వాచ్‌లు, షూలు అనుమతి లేదు వేసవి కాలం దృష్ట్యా విద్యార్థులంతా అల్పాహారం తిని పరీక్షకు వెళ్లాలని విద్యార్థులు అందరూ చురుకుగా ఉంటూ 3 గంట సమయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి విద్యార్థులు ద్విగ్విజయంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించడం ద్వారా తదుపరి ముందుకు వెళ్లాలని పరీక్ష బాగా రాయలేదని మార్కులు తక్కువ వస్తాయని భయాందోళనకు గురికావద్దని చదువే సర్వసం కాదని చదువు జీవితంలో ఒక భాగం మాత్రమే అని నేటి సమాజంలో తక్కువ చదువు చదివినవారు...అసలు చదువే రాని వారు వ్యాపార రాజకీయ రంగంలో రాణిస్తు ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు చాలామంది ఉన్నారని వారిని కూడా ఆదర్శంగా తీసుకొని చదువు అనే పరీక్షలతో పాటు నిజజీవిత పరీక్షలలో కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు...


## ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** అసమర్థ కాంగ్రెస్ పాలనతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఆరోపించారు. సాగునీరు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు కేసీఆర్ అండగా నిలబడి జిల్లాలో రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ ప్రాజెక్టులను నిర్మించారని కెసిఆర్ పాలనలో మండుటెండల్లో సైతం మత్తడి దుంకి నీళ్లు ప్రవహించేవని ఆయన అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటూ రైతులకు సాగునీరు ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీరు అందించామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ఎండాకాలం రాకముందే ప్రజలు తాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ నేతలు పదవుల కోసం కుమ్ములాడుకుంటూ నియోజవర్గ ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ఘాటుగా విమర్శించారు. పంటలు ఎండిపోక ముందే రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# విద్య తోనే కురుమల బతుకుల్లో వెలుగు : హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ

**నమస్తే హైదరాబాద్ :** చదువుతోనే కురుమల జీవితాల్లో వెలుగులు నిండుతాయని బండారు దత్తాత్రేయ అన్నారు . కురుమ రిజర్వేషన్ పోరాట సమితి కొండపోచమ్మ దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదవాలి ప్రతి ఒక్కరు ఎదగాలని చదివే అందరికీ లక్ష్యంగా మారాలన్నారు. కష్టజీవులుగా ఉన్నా మనము కష్టమైనా చదువును వదలొద్దని అదే మనల్ని సరైన లక్ష్యానికి చేరవేస్తుందన్నారు. కొమరవెల్లి మల్లికార్జున స్వామి దర్శించుకున్న ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శాలువాతో సన్మానం అనంతరం కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తన పూర్వికుల నుండి కొండపోచమ్మ అమ్మవారిని ఇంటిదేవునిగా పిలుస్తున్నామని గతంలో తెలంగాణ కొరకు ఇక్కడ మొక్కుకున్న మొక్కులను ఆయన గుర్తు చేశారు.కొండపోచమ్మ అమ్మవారి వద్ద టీటీడీ బోర్డు ద్వారా ఫంక్షన్ హాలు గెస్ట్ హౌస్ మంజూరు చేపించాలని స్థానిక నేతల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించారు.మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ కురుమలకు కేంద్ర ప్రభుత్వ సహాయంతో గొంగడి పరిశ్రమలు మిషన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీ కొండ పోచమ్మ అమ్మవారి ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు తన ఎంపీ నిధులతో ఏర్పాటు చేస్తనని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిలో తాను ముందుండి పని చేస్తనన్నారు. ఉన్ని తో తయారు చేసే వస్త్రాలను కేంద్ర బలగాలకు, హాస్పటల్ లకు, రైల్వే లకు ఇచ్చే వస్త్రాలను గొంగళ్ళ పరిశ్రమలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి చూపించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ బిజెపి నేత కప్పర ప్రసాద్ రావు కురుమ సంఘం నాయకులు పెద్దపురం నరసింహ, మాజీ సర్పంచ్ రమేష్ కురుమ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు



# సినిమా



## మరో రికార్డ్ ఖాతాలో వేసుకున్న బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం

ఈ ఏడాది సంక్రాంతి పండగ సందర్భంగా జనవరి 14న విడుదలైన ఈ సినిమా మొదటి ఆట నుంచే పాజిటివ్ రివ్యూస్ అందుకుంది సంక్రాంతికి వస్తున్నాం. ఊహించిన దాని కంటే రెండింతల విజయాన్ని సొంతం చేసుకుంది ఈ సినిమా. డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఫుల్ కామెడీ ఎంటర్టైన్మెంట్?కు ఫ్యామిలీ అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. చిన్నా, పెద్దా అందరూ ఈ సినిమాను తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇందులో విక్టరీ వెంకటేశ్ ప్రధాన పాత్రలో నటించగా.. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరీ హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాలో ఒకప్పటి వెంకీ స్టైల్, మేనరిజం, కామెడీ టైమింగ్ మరోసారి తెరపై చూపించారు అనిల్ రావిపూడి. దీంతో ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల ఫ్యామిలీ అడియన్స్ జై కొట్టారు. మొదటి రోజే భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా ఇప్పటికీ థియేటర్స్ లో దూసుకుపోతుంది. రీసెంట్ గానే సంక్రాంతికి వస్తున్నాం సినిమా టీవీలో టెలికాస్ట్ అయ్యింది. ప్రముఖ ఛానెల్ జీ 5 సంక్రాంతికి వస్తున్నాం సినిమాను టెలికాస్ట్ చేసింది. ఇప్పటికే ఎన్నో రికార్డ్ అందుకున్న సంక్రాంతికి వస్తున్నాం తాజాగా మరో అరుదైన రికార్డ్ ను సొంతం చేసుకుంది. 92 సెంటర్లలో 50 రోజులు పూర్తి చేసుకుంది ఈ మూవీ. ఇది నిజంగా రికార్డ్ అనే చెప్పాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత పెద్ద సినిమా అయినా రెండు మూడు వారాలకంటే థియేటర్స్ లో ఉండటం లేదు. అలాంటిది సంక్రాంతికి వస్తున్నాం సినిమా 92 సెంటర్లలో 50 రోజులు పూర్తి చేసుకుంది.

ఈ విషయాన్నీ మూవీ టీమ్ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఇప్పటివరకూ రూ.300 కోట్లకు పైగా వసూళ్లు తన ఖాతాలో వేసుకున్నట్లు చిత్రబృందం తెలిపింది. వెంకటేష్ కెరీర్ లోనే వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా నిలిచింది ఈ సినిమా. ఇక ప్రముఖ ఓటీటీ సంస్థ జీ 5 ఓటీటీలో ఈ సినిమా అందుబాటులో ఉంది. అంతే కాదు ఓటీటీలోనూ ఈ సినిమా నయా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 12 గంటల్లోనే 13 లక్షల మంది వీక్షించారని జీ 5 తెలిపింది.




# ఆరోగ్యానికి అమృతం ఈ పండు.



అవకాడో పండు గురించి చాలా మందికి తెలియదు? ఈ పండు రుచితో పాటు ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంగా కలిగి ఉంటుంది. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, దాని ఆరోగ్యకరమైన లక్షణాల కారణంగా చాలా మంది ఎంత ఖరీదైనా కొనుగోలు చేస్తున్నారు. అవకాడో పండులో అమృతం ఉంటుందని ఆరోగ్య నిపుణులు సైతం అంటున్నారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అధ్యయనాలు రుజువు చేశాయి. అంతేకాకుండా నేటి కాలంలో పెరుగుతున్న ఊబకాయం సమస్యను వదిలించుకోవడానికి కూడా ఇది సహాయపడుతుంది. కాబట్టి అవకాడో తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

అవకాడో ఎందుకు తినాలి?

సాధారణంగా ఆరోగ్యం బాగుంటే ఆసుపత్రికి దూరంగా ఉండవచ్చు. ఇది జరగాలంటే మన ఆహార ఎంపికలు సరిగ్గా ఉండాలి. అప్పుడే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అటువంటి ఆరోగ్యకరమైన ఆహారాల జాబితాలో అవకాడో ఒకటి. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇందులో విటమిన్లు, ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇందులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ ఇ, ఫోలేట్, ఫైబర్ ఉంటాయి. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడుతుంది. అందుకే అవకాడో క్రమం తప్పకుండా తినాలని సూచిస్తుంటారు వైద్యులు.

గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది

అవకాడోలో లభించే పోషకాలు, ఫైబర్ కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.బరువు నియంత్రణలో ఉంటుంది

అవకాడోలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది ఆకలిని తగ్గించడం ద్వారా అతిగా తినకుండా నిరోధిస్తుంది. దీని వల్ల బరువు అదుపులో ఉంటుంది. ఊబకాయాన్ని తగ్గిస్తుంది. క్రమంగా మీరు స్లిమ్‌గా మారవచ్చు.

చర్మానికి మంచిది

అవకాడోలో లభించే విటమిన్లు, ఇతర పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. ఇందులో ఫోలేట్, విటమిన్ ఇ కూడా ఉన్నాయి. అవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

మానసిక ఆరోగ్యానికి

అవకాడోలలో సహజంగా లభించే ఫైబర్, ఫోలేట్, విటమిన్లు మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ అంశాలు ఒత్తిడిని తగ్గించడానికి, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చాలా మంచివి.

పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది

అవకాడోలో లభించే ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకాన్ని కూడా తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

# ఔనా.. నిజమా.. తులం బంగారం ధర లక్ష దాటుతుందా..?



బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. గత పదేళ్ళుగా చూసుకుంటే ధరలు గణనీయంగా పెరిగాయి. ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, కేంద్ర బ్యాంకు విధానాలు, పెట్టుబడిదారుల మనోభావాలలో మార్పులు వంటి అంశాలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి. 2011లో దాదాపు రూ. 25,000 ఉన్న బంగారం ధర.. ఇప్పుడు దాదాపు రూ. 86,000పైగా చేరుకుంది. ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటానికి బంగారం సహాయపడుతుందని ఇన్వెస్టర్లు విశ్వసిస్తున్నారు. 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 25,000 నుండి రూ. 50,000కి చేరుకోవడానికి 9 సంవత్సరాలు పట్టింది. ఇలాగే రూ. 50,000 నుండి రూ. 75,000కి చేరుకోవడానికి కేవలం రెండు సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు, బంగారం వేగంగా రూ. 86,000 (10 గ్రాములకు) మించి పెరుగుతోంది.ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ తగ్గడం %-% ద్రవ్యోల్బణం పెరిగితే, రూపాయి బలహీనపడినప్పుడు, బంగారం ధర పెరుగుతుంది. బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.కేంద్ర బ్యాంకులలో పెరుగుతున్న బంగారు నిల్వలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%)తో సహా అనేక దేశాల కేంద్ర బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుతున్నాయి. స్టాక్ మార్కెట్ అస్థిరత.. ఈక్విటీ మార్కెట్‌లో అధిక అనిశ్చితి ఉంటే, పెట్టుబడిదారులు బంగారంపై ఎక్కువ దృష్టి పెడతారు. అయితే ఈ ఏడాదిలో తులం బంగారం ధర రూ.1 లక్షల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుత బంగారం ధర రూ. 84,300. రూ. 1,00,000 చేరుకోవడానికి, 13.5% పెరుగుదల అవసరం. ప్రస్తుత ప్రపంచ ట్రెండ్‌ను బట్టి ఇది సాధ్యమే.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ వాణిజ్య విధానాలు, అమెరికాలో విధించిన సుంకాలు ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయని భావిస్తున్నారు. ఇది బంగారం ధరను మరింత పెంచుతుంది. అలాగే భౌగోళిక రాజకీయ అస్థిరత, యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు బంగారం డిమాండ్‌ను పెంచుతాయి. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు నిర్ణయాలు, వడ్డీ రేట్లు తగ్గిస్తే, బంగారం ధర మరింత పెరుగుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ఔన్సుకు %వి%2,858 వద్ద ఉన్న బంగారం %వి%3,000 దాటితే, భారతీయ బంగారం ధర కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. బంగారం, వెండి ధరలను మీరు మీ ఇంటి నుంచే తెలుసుకోవచ్చు. స్థానిక పన్నులు, ఇతర పన్నులు దీనికి జోడిస్తారు. అందువల్ల, ధర నగరం నుండి నగరానికి మారుతూ ఉంటుంది. ధరలను ఇండియన్ బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) ప్రకటిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సెలవులు, శని, ఆదివారాలు మినహాయించి ఈ ధరలు ప్రకటిస్తారు. 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా వినియోగదారులు అన్ని క్యారెట్ ధరలను తెలుసుకోవచ్చు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..